**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## పద్మ అవార్డుల ఎంపికప్రక్రియ

**న్యూఢిల్లీ,ఏప్రిల్11:** వచ్చే సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న 'పద్మ అవార్డులు 2026' కోసం నామినేషన్లు, సిఫార్సుల పక్రియను కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ప్రారంభించింది. పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు, సిఫార్సులకు ఆఖరి తేదీ జూలై 31 అని, వాటిని రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ పై ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారని శుక్రవారం విడుదలైన ఒక అధికార ప్రకటన తెలియజేసింది. పద్మ అవార్డులు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలు. ఏటా రిపబ్లిక్ డే ముందు రోజు ప్రకటిస్తుంటారు. అన్ని రంగాలు, కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సాంఘిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వర్తక, పరిశ్రమ మొదలైన విభాగాలలో విశిష్ట, అసాధారణ విజయాలకు, సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తుంటారు. కులం, జాతి, వృత్తి, హోదా లేదా లింగ వివక్ష లేకుండా ప్రజలు అందరూ ఈ అవార్డులకు అర్హులు. అయితే, డాక్టర్లు, సైంటిస్టులు మినహా పిఎస్‌యులలో పని చేస్తున్నవారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అనర్హులు.


సంపుటి : 1 | సంచిక : 253 | శనివారం 12-04-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


# మూసీ పనుల్లో వేగం పెంచండి

**మీర్ ఆలం ట్యాంక్‌పై**

**వంతెన అద్భుతంగా ఉండాలి**

**వందేళ్ల అవసరాలకు తగినట్లుగా డ్రై పోర్టు**

**ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి**

**అధికారులతో సమీక్షల్లో సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 11:** ఫోర్త్ (ఫ్యూచర్) సిటీ వరకు మెట్రో రైలును విస్తరించాలని, అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మెట్రో రెండో దశ విస్తరణ పనులకు సంబంధించిన పురోగతిపై ఆరా తీశారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మెట్రో రైలు విస్తరణ పనులు, మూసీ పునరుజ్జీవం పనులు, జాతీయ రహదారుల నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) పురోగతిపై ముఖ్యమంత్రి ఆయా శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. మెట్రో విస్తరణకు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో సంబంధిత అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు రాష్ట్ర అధికారులు సీఎంకు వివరించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు(36.8కి.మీ), రాయదుర్గం-కోకాపేటనియోపోలీస(11.6కి.మీ), ఎంజీబీఎస-చాంద్రాయణగుట్ట (7.5కి.మీ), మియాపూర్- పటాన్‌చెరు (13.4కి.మీ), ఎల్‌బీనగర్-హయత్‌నగర్ (7.1కి.మీ)వరకు మొత్తం 76.4కిలోమీటర్లకు రూ.24,269 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నం చేయాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని సీఎం ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవల్‌పమెంట్ యూనివర్సిటీ వరకు 40 కి.మీ మేర మెట్రో ప్రాజెక్టును విస్తరించాల్సి ఉందన్నారు. సుమారు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట్ వరకు పొడిగించాలని, అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ, ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ సంస్థలను మెట్రో విస్తరణలో భాగస్వాములు చేయాలని ఆయన సూచించారు.

**'మూసీ'కి అనుగుణంగా జూపార్కు అప్‌గ్రేడ్**

మూసీ పునరుజ్జీవన పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై వంతెన నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని, ఈలోపు అందుకు అవసరమైన సర్వేలు చేపట్టాలని, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ బాపూఘాట్‌లో నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు, మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న వంతెన నమూనాలను పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించే రెండున్నర కిలోమీటర్ల పొడవైన వంతెనను అద్భుతంగా నిర్మించాలని, సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం సూచించారు. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే'ను తలపించేలా బర్డ్స్ ప్యారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా మీర్ ఆలం చెరువులోని మూడు ఐలాండ్స్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతోపాటు అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, అంపీథియేటర్ ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలని సూచించారు. చెరువులో నీటిని శుద్ధి చేయడంతోపాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని, పీపీపీ విధానంలో ఐలాండ్స్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. మీర్ ఆలం వంతెన అభివృద్ధి పనులతోపాటు ఐలాండ్స్ జోన్ ఆనుకుని ఉన్న జూపార్క్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. ఐలాండ్స్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని జూ పార్క్‌ను కూడా అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం

**విపక్షాలది కుటుంబ రాజకీయం**

**వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం**

**వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం**



వారణాసి,ఏప్రిల్11: భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఫులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు.

## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర...

**గౌలిగూడ నుంచి తాడ్‌బన్ ఆంజనేయ మందిర్ వరకు ర్యాలీ**

**భారీగా పోలీస్ బందోబస్తు..ట్రాఫిక్ ఆంక్షలు**



**హైదరాబాద్,ఏప్రిల్11:** హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో శనివారం ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నారు. హనుమత్ జయంతి శనివారం రావడంతో మరితం కోలాహలం నెలకొననుంది. ఈ శోభాయాత్ర గౌలిగూడలోని శ్రీ రామమందిరం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమై, నగరంలోని పలు కీలక ప్రాంతాల గుండా తాడ్‌బండ్‌లోని శ్రీ హనుమాన్ మందిరం వద్ద ముగుస్తుంది. శోభాయాత్ర మార్గం పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్‌కోఠి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీ నగర్ బ్యాక్ సైడ్ వైశ్రాయ్ హోటల్, ప్రాగా టూల్స్, కవాడిగూడ, సీజీవో టవర్స్, బన్సీలాల్‌పేట రోడ్, బైబిల్ హౌస్, సిటీ లైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్డ్ రామ్‌గోపాల్‌పేట రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీవో జంక్షన్, లీ రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపీరియల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా సాగుతూ తాడ్‌బండ్‌లోని హనుమాన్ టెంపుల్‌కు చేరుకుంటుంది. ఈ శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసు శాఖ శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. ఈ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్ ÷-లపై ఓవర్, ప్రకాశ్ నగర్ ÷-లఫై ఓవర్, పారడైజ్ ÷-లఫై ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవాలని సలహా ఇచ్చారు. ఈ శోభాయాత్రలో భక్తుల భద్రత , ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు- చేసింది, కాబట్టి నగరవాసులు ఈ ఆంక్షలకు సహకరించి, హనుమాన్ జయంతి వేడుకలు సాంతం సజావుగా జరిగేలా తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.

## ప్రజల సంక్షేమానికి అంకితమైన ఇందిరమ్మ ప్రభుత్వం

**ప్రగతి భవన్‌ను జ్యోతి రావు ఫూలే భవనంగా మార్చాం**

**అంబేడ్కర్ జయంతి రోజు భూభారతి ప్రజలకు అంకితం**

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్11:** ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను జ్యోతి రావు ఫూలే భవనంగా మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇది ప్రజలకు గౌరవం ఇచ్చే ముఖ్యమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణిలో చోటుచేసుకున్న అవకతవకలన్నీ సరి చేయడం కోసం కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, మూడు నెలలు కూడా పూర్తవకముందే దానికి సంబంధించిన విధానాలు రూపొందించడంలో ప్రభుత్వం చూపిన వేగాన్ని మంత్రి వివరించారు. అంబేడ్కర్ జయంతి రోజున శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. పేదవారు సంపాదించిన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో అనేక భూసంబంధిత ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం రూపొందించబడిందని పేర్కొన్నారు. ఒక్క గజం భూమికి కూడా భద్రత కల్పించేలా భూభారతిలో ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 8.19 లక్షల కోట్లు- అప్పు చేసి, నాయకులు ఫామ్ హౌస్‌లలో విశ్రాంతి తీసుకున్నారని విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా మంత్రి స్పందించారు. గత ప్రభుత్వంలోనే ప్రాజెక్టు వాస్తవానికి కూలిపోయిందని తెలిపారు. కానీ అయినా ÷ు శెగశశ రైతులు వర్షాకాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అధికంగా ధాన్యం ఉత్పత్తి చేయగలిగారని గర్వంగా వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా కొన్ని హామీల అమలు ఆలస్యం అవుతున్నా, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం, ప్రతిపక్షాల కుట్రలన్నీ కూడా నిజాయితీతో ఎదుర్కొంటూ, ప్రభుత్వం పేదలకు న్యాయం చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సాగులో ఉన్న సీతారామ కాలువ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. పోడు భూముల సమస్యను కూడా ఈ ప్రభుత్వం లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పులుసు బొంత ప్రాజెక్ట్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి త్వరలో శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు.

## తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం

**- వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు**

**- త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ - వెల్లడించిన మంత్రి సీతక్క**

**వరంగల్,ఏప్రిల్11** తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు.60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహారించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

**ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్**

**హైదరాబాద్,ఏప్రిల్11:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు.

## ముంబై దాడుల నుంచి తప్పించుకున్నా

**ఆనాటి ఘటనపై పోస్ట్ చేసిన అసోం సిఎం**

**గౌహతి,ఏప్రిల్11:** ముంబైపేలుళ్ల కేసులోప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా ను భారత్‌కు తీసుకురావడంతో నాటి భయానక పరిస్థితుల్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సైతం ఆ మారణహోమాన్ని తలచుకున్నారు. ఆ దాడినుంచి తాను తృటిలో తప్పించుకున్నట్లు చెప్పారు. 'ఉగ్రదాడులు జరిగిన రోజే తాను ముంబై తాజ్ హోటల్లో బస చేయాల్సి ఉంది. అయితే, చివరి నిమిషంలో షెడ్యూల్ మారడంతో మరో హోటల్లో దిగాను. దీంతో ఆ దాడి నుంచి తృటిలో ప్రాణాలతో బయటపడ్డా. ఆ రోజు జరిగిన ఎన్ఎస్‌జీ ఆపరేషన్ ఇప్పటికీ నా కళ్ల ముందు మెదులుతోంది. కర్మ సిద్ధాంతం ప్రకారం దాడుల వెనక ఉన్న సూత్రధారులు ఏదో ఒకరోజు శిక్ష ఎదుర్కోక తప్పదని అప్పుడే భావించా. దాడి జరిగిన పదహారేళ్ల తర్వాత నిందితుడిని దేశంలో చూస్తుంటే న్యాయవ్యవస్థలపై మరింత విశ్వాసం పెరిగింది' అని హిమంత వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 16 ఏళ్ల క్రితం అంటే 2008 నవంబర్ 26న పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొబాలా సముద్ర తీరం వెంబడి దక్షిణ ముంబైలోకి ప్రవేశించిన ఈ ముఠా నగరంలో మారణహోమాన్ని సృష్టించారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ముంబై చాబాద్ హౌస్, నారిమన్ హౌస్, కామా హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో విచక్షణారహితంగా దాడులకు పాల్పడ్డారు. 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ దాడులకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలో రాణా కీలక పాత్ర పోషించాడు.

## సిపిఐ వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 11**

వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం సలిగంజి కృష్ణ కుమార్ అధ్యక్షతన దేవిశ్రీ గార్డెన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూసంస్థగతంగా అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీ గ్రామ శాఖలలో మహాసభలు నిర్వహించుకోవలసి ఉన్నది పార్టీ బలోపేతానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయి. సిపిఐ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆల్ ఇండియా పార్టీ నిర్ణయం మేరకు 2026 డిసెంబర్ వరకు వార్షికోత్సవ శతజయంతి వార్షికోత్సవాలు నిర్వహించుకోవాల్సి ఉన్నదని అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా వేములకొండలో గొప్ప బహిరంగ సభ నిర్వహించడం జరిగిందని అన్నారు. సంస్థగతపరంగా గ్రామ శాఖ మహాసభలు,ఏప్రిల్ చివరి వరకు గ్రామ శాఖ మహాసభలు నిర్వహించి మే నెలలో మండల మహాసభలు నర్సాపురం గ్రామంలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగినది అని అన్నారు. వలిగొండలో శతజయంతి ఉత్సవాల సందర్భంగా వలిగొండలో మే చివరలో వలిగొండ మండల కేంద్రంలో వెయ్యి మందితోని శత జయంతి ఉత్సవాల బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించడం జరిగినది అని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామ శాఖలలో సర్పంచ్ ,ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలని పార్టీ నిర్ణయించినది అని అన్నారుఅనంతరం కౌన్సిల్ మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య,కౌన్సిల్ సభ్యులు బాలగోని సత్యనారాయణ,ఎల్లంకి మహేష్, పులి పలుకులు మల్లేశం, సల్వాద్రి రవీందర్, కట్ల యాదగిరి, సుద్దాల సాయికుమార్, మచ్చ లక్ష్మీనారాయణ, మేడి దేవేందర్, చేగురి పాపయ్య, అంబటి అంజయ్య, పోషబోయిన బొందయ్యా, రాచమల్ల లింగయ్య , తదితరులు పాల్గొన్నారు.

# ఓడిపోతే ఓడిపోయాం

**కాంగ్రెస్ ప్రభుత్వం పై భ్రమలు తొలగించాం**

**మాజీ ఎంపీ బారసా జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత**

**చూసి రమ్మంటే కాల్చి వచ్చే లా కార్యకర్తలను తయారు చేశాం**

**శుభకార్యాలకు తరలి వెళ్లినట్లుగా కార్యకర్తలు రజితోత్సవ సభకు తరలి రావాలి**

**మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**




**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 11**

గడిచిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతే ఓడిపోయాం కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు ఉన్న భ్రమలు తొలగించామని మహబూబాబాద్ మాజీ ఎంపీ, బారసా జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బారాస పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి అధ్యక్షతన బారాస రజితోత్సవ మహాసభ సన్నాహక సమావేశం, వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహాసభ మహబూబాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ లతో కలిసి ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్న హామీల అమలు శూన్యమన్నారు. స్కీములను స్కాములుగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం, మహిళలకు 2500, పెన్షన్ల పెంపు వంటి హామీలను తుంగలో తొక్కారన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నేత, అనునిత్యం ప్రజల కోసం పరితపించిన మహోన్నత శిఖరం కేసీఆర్ నేతృత్వంలోనే రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందని మూడు సంవత్సరాలు గడిస్తే చాలు అని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని వారు అన్నారు. తుమ్మిన, దగిన ఢిల్లీకి వెళ్లే రేవంత్ రెడ్డి నిర్ణయాలు సరైనవి కావని ఎద్దేవ చేశారు. దేశం నలుమూలల సభను తిలకించే విధంగా వరంగల్ లోని ఎల్కతుర్తి ప్రాంతంలో 1400 ఎకరాల్లో మహాజన సభ నిర్వహిస్తున్నామన్నారు. సభలోనే కెసిఆర్ దశ దిశ నిర్ణయిస్తారని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, పొనుగోటి దేవేందర్ రావు, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, రైతు బంధు మాజీ మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు నల్లాని నవీన్ రావు, మాజీ మండల అధ్యక్షులు గుగులోతు బిక్కు నాయక్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కసర బోయిన విజయ్ యాదవ్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బానోత్ భీముడు, బత్తిని అనిల్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పులి రామచంద్రు, గడ్డల రాము, యూత్ డివిజన్ అధ్యక్షులు చిర్రా యకాంతం గౌడ్, వీరగాని మల్లేశం గౌడ్, పట్టణ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆది రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు యాదరాజు తదితరులు ఉన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో
## బలహీనవర్గాలు హక్కుల కోసం ఉద్యమించాలి

**జాతీయ మాల మహానాడు కార్యదర్శి అశోధ భాస్కర్**

**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 11**



అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో హక్కుల కోసం అణగారిన వర్గాల ఉద్యమించాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆ శోద భాస్కర్ అడుగు బలహీన వర్గాలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో జాతీయ మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆయా పార్టీల , బీసీ, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్య ద్వారానే బడుగుల జీవితాలు బాగుపడతాయని విద్యావ్యాప్తికి ఎనలేని సేవలు అందించారని ఆయన కొనియాడారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలు సమస్యల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బీరవెల్లి యాదగిరిరెడ్డి, బానోత్ భీముడు, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పులి రామచంద్రు, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ, మాల మహానాడు నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 12 ట్రాక్టర్లు పట్టివేత

**స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలింపు - తహసిల్దార్ కోడి చింతల రాజు**



**తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 11**



బ్రాహ్మణ కొత్తపల్లి శివారు మామిడి తోట సమీపంలోని ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 12 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక తహసిల్దార్ కోడిచింతల రాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆకేరు పరివాహక గ్రామాలైన మేచరాజుపల్లి, ఎర్రబెల్లి గూడెం, కాచికల్, రామన్నగూడెం, బ్రాహ్మణ కొత్తపల్లి, నెల్లికుదురు, మదనతుర్తి, మునిగిలవీడు గ్రామాల్లో పోలీస్ , రెవెన్యూ శాఖలు సంయుక్తంగా చెక్ పోస్ట్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 12 ట్రాక్టర్లను రెవెన్యూ సిబ్బంది శుక్రవారం అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు. ఆయా ట్రాక్టర్ల పై శాఖా పరమైన కేసులు నమోదు చేస్తామని, పలుమార్లు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాక్టర్లను పట్టుకున్న సిబ్బంది అభినందించారు.

## త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో ర్యాలీ

**ఎంపీడీవో కార్యాలయం ఎదుట మహిళల నిరసన**



**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి. (ప్రశాంత్) ఏప్రిల్ 11 :**

చింతపల్లి మండలం అంతర్ల గ్రామంలో త్రాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. గ్రామం నుంచి ర్యాలీగా బయలుదేరిన మహిళలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. మహిళలు మాట్లాడుతూ, గత నెల రోజులుగా గ్రామానికి త్రాగునీరు రావడం లేదని, సమస్యను పంచాయతీ అధికారులకు అనేకసార్లు తెలియజేసినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోయిందని వాపోయారు. వేసవి తీవ్రతతో భూగర్భ జలాలు మట్టికిందకు వెళ్లిపోవడంతో గ్రామంలో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయినట్లు చెప్పారు. అధికారులు వెంటనే స్పందించి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని మహిళలు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించేందుకు వెనుకాడమని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బాల్యవివాహాల అరికట్టేందుకు
# అధికారులు చొరవ

**సిడిపిఓ. జి.వి రమణ**



**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి (ప్రశాంత్) ఏప్రిల్ 11**

రెండవ శుక్రవారం సందర్భంగా నేడు చైల్డ్ మ్యారేజ్ నివారణ కమిటీ సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో గౌరవ ఎంపీడీవో అధ్యక్షత వహించగా, వాసవ్య మహిళా కమిటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, కమిటీ సభ్యులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ జి.వి రమణ, ఏసిడిపిఓ ఎం. రామలక్ష్మి, పర్యవేక్షకులు గౌహరునిసా, విజయకుమారి, గౌరీ, అప్పల నరసమ్మ తదితరులు హాజరయ్యారు. కమిటీ సభ్యులందరూ సమావేశానికి హాజరై బాల్యవివాహాల నివారణపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలతో కలిసి ఈ ప్రక్రియను బలపరిచే దిశగా కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## పోషణ పక్వాడలో భాగంగా
# సాయి నగర్‌లో ప్రత్యేక కార్యక్రమం






**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి. (ప్రశాంత్) ఏప్రిల్ 11 :**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ఐసిడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో, పోషణ పక్వాడ కార్యక్రమాన్ని సాయి నగర్ ఆంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి సీడీపీఓ జీ.వి. రమణ, ఏసీడీపీఓ ఎం. రామలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గర్భధారణ ప్రారంభం నుంచి శిశువు రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే తొలి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈ కాలం శిశువు శారీరక, మానసిక అభివృద్ధికి అత్యంత కీలకమైందని తెలిపారు. ఈ దశలో సముచిత పోషణ అందించడమే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు బలమైన పునాది అవుతుందన్నారు. పిల్లల పోషణ మరియు తల్లుల ఆరోగ్యంపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాన్ని నిర్వహించి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎస్.ఎస్.కె. గౌహరున్నిసా, కె. విజయకుమారి, ఆంగన్‌వాడీ కార్యకర్తలు జి.వి.వి. రాశి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సామాజిక ఉద్యమాల దిక్సూచి పూలే

**డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు మాలోత్ శాంతి కుమార్**

**ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు**



**తొవ్వ,గార్ల ఏప్రిల్ 11**

మహాత్మా పూలే ఆలోచనలు భారత దేశంలో ఆధునిక, సామాజిక ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచాయని ఆయన ఆశయ సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలని డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకుడు మాలోత్ శాంతి కుమార్ తెలిపారు.గార్ల మండల కేంద్రంలో డిఎస్ఎఫ్ఐ ఆఫీసులో ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ మహాత్మా పూలే భారతదేశ సామాజిక చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన, అసాధారణమైన వ్యక్తి,1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లా,కట్గన్ గ్రామంలో జన్మించిన మహాత్మా పూలే భారత సామాజిక సంస్కరణల రంగంలో ఒక అసమాన వ్యక్తిగా నిలిచాడని,తన జీవితాన్ని అణగారిన వర్గాల ఉన్నతి, సామాజిక న్యాయం, స్త్రీ విద్య కోసం అంకితం చేశాడని అన్నారు.కులవ్యవస్థను ఒక అమానవీయ ఆచారంగా పరిగణించి, దీన్ని అమెరికాలోని బానిసత్వంతో పోల్చి, సమాజంలోని అతి పెద్ద దురాచారమని తీవ్రంగా నిరసించాడు.కుల వ్యవస్థ ఒక దోపిడీ సాధనమని తన గులాంగిరి పుస్తకం ద్వారా వివరించాడు. కుల వివక్షతకు వ్యతిరేకంగా 1868లో పూలే తన ఇంటి ఆవరణలోనే ఒక బావిని తవ్వి, ఎలాంటి వివక్ష లేకుండా దాని నుంచి నీరు తీసుకొనే అవకాశాన్ని కల్పించి,అంటరానితనాన్ని ధిక్కరించాడు.పూలే 1840లో సావిత్రిబాయిని వివాహం చేసుకుని, ఆమెను చదివించి, విద్యావంతురాలిగా తీర్చిదిద్దడం ద్వారా స్త్రీ సాధికారతకు మొదటి అడుగు వేశాడు.విద్య లేని సమాజం అజ్ఞానంలో మునిగి ఉంటుందని దృఢంగా విశ్వసించిన పూలే, తన సహచరితో కలిసి దాదాపు 18 పాఠశాలలు స్థాపించి, సమాజంలో విద్యా విప్లవాన్ని తీసుకొచ్చారు.మహాత్మా పూలే కేవలం విద్య, కుల వివక్షత వరకే పరిమితం కాలేదు. ఆర్థిక సమానత్వం కూడా కావాలని, తన పోరాటాన్ని కొనసాగించాడు. రైతుల హక్కుల కోసం కూడా పోరాడాడు,షేతకర్యాచా ఆసూడ్ లో వారి దోపిడీని విమర్శించాడు.పూలే రచనలలో తృతీయ రత్న (1855),గులాంగిరి (1873),సార్వజనిక సత్య ధర్మ పుస్తక్ 1891 వంటివి సమాజంలో లోతైన చర్చను రేకెత్తించాయి.1890లో తన చివరి రోజుల వరకు, పూలే సమాజ సేవలో నిమగ్నమై ఉన్నాడు. అతని వారసత్వం డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి ఉద్ధారకులను ప్రేరేపించిందంటే పూలే జ్ఞానం, సామాజిక చైతన్యం, సమానత్వపు కాంక్ష ఎంతటి గొప్పదో కదా నేటికి సమాజంలో కుల వివక్ష అనేక రూపాల్లో విస్తరించి తన ప్రాబల్యాన్ని చాటుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతి కుమార్,సేవలాల్ సేన జిల్లా నాయకులు కిషన్ నాయక్,లక్ష్మణ్ నాయక్, డిఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు వెంకన్న, యుగంధర్, నరేష్,సందీప్, నరసింహ,ఉదయ్,రాజేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11**

:సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుప్పిరెడ్డిగూడెంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం నిర్వహకులు మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు.గ్రేడ్-ఏ ధాన్యానికి రూ. 2320, సాధారణ రకం ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి ఉప్పమ్మ, చెడుపల్లి ఎల్లమ్మ, మాతంగి మల్సూరా, కనుకు తిరుపమ్మ, ఆదిమల్ల నర్సమ్మ, చెరుకు నీలమ్మ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు


సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.

తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

శనివారం 12 ఏప్రిల్ 2025 పేజీలు 2



# జ్యోతిబా పూలే ఆశయాలు సాధించాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి గంజ్, ఏప్రిల్ 11:

జ్యోతిబా పూలే ఆశయాలు సాధించాల ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సాంఘిక దురాచారాలపై పోరాడిన గొప్ప యోధుడు జ్యోతిబా పూలే అన్నారు. ప్రతీ ఒక్కరు ఆయన స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో పూలే భవనం నిర్మించుకుందామన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషి చేసిన మొట్టమొద టి ఉపాధ్యాయుడు జ్యోతిబా పూలే అని అన్నారు. సభ అనంతరం అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రం?థాలయ సంస్థ జిల్లా చైర్మన్ అవేజ్ చిస్తీ, ఆర్డీవో కృష్ణారెడ్డి, బీసీ జిల్లా సంక్షేమ అధికారులు యాదయ్య, నాగిరెడ్డి, శ్యాంసుందర్, మున్సిప ల్ కమిషనర్ రాజలింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ కునుకుంట్ల రేఖ బాబురావు, ఆనం ద్,ప్రజా సంఘాలు, పార్టీ నాయకులు కొత్త నరసింహ, బాలరాజు, బట్టు రాంచంద్ర య్య, బర్రె జహంగీర్, రత్నపురం బలరాం, ఏశాల అశోక్, ఎండీ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం

కరీంనగర్ ఏప్రిల్ 11

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఉస్మాన్ చౌరస్తా నుండి పాదయాత్ర ప్రారంభమై 33,34,35, 36,52,53,54 డివిజన్ల మీదుగా కలెక్టరేట్ రోడ్ వరకు కొనసాగింది. ఈ




పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి వంద సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా ఉండి స్వాతంత్ర్య పోరాటం చేసిన సంగతి ఈ తరానికి తెలుపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్ర లో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెల్చాలా రాజేందర్ రావు, నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,ఎం డి తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,తాజా మాజీ కార్పొరేటర్ పిట్టల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, సారిలా ప్రసాద్, నేహాల్,ఆహేమద్, పొన్నం శ్రీనివాస్, అజ్మాత్, కృష్ణా, ఖలీల్, వాడే వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 12వ తేదీ మద్యం దుకాణాలు బంద్

### కరీంనగర్ సీపీ గౌస్ అలం

కరీంనగర్ ఏప్రిల్ 11



కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వైన్స్ షాపులు . బార్లు, క్లబ్, మద్యం డిపోలు మూసివేస్తున్నట్లు కరీంనగర్ సీపీ గౌస్ అలం ఆదేశాలు జారీ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా శాంతిభద్రతల దృష్టా మూసివే స్తున్నట్లు ప్రకటించారు. ఈ ఆదేశాలను ఎవరైన ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ రోజు మొత్తం బార్లు వైన్ షాపులు ఇతర మద్యం డిపోలపై పోలీసు నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. హనుమాన్ శోభా యాత్ర సందర్భంగా పోలీసుశాఖ తరుపున అవసరమైన అన్నీ భద్రతా చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

## ఏడూళ్ళ బయ్యారంలో కత్తితో దాడికి పాల్పడ్డ యువకుడు



ఖమ్మం, ఏప్రిల్ 11

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో రైతు వేదిక సమీపంలోని బూర బతకయ్య గౌడ వృత్తి కొంటూ జీవనం కొనసాగిస్తున్నాడు, బుధవారం రాత్రి7:39 సమయంలో బతకయ్య ఇంట్లో కుటుంబ సభ్యులు తూలతో కలిసి భోజనం చేస్తూ ఉండాగ వారి ఇంటికి గొల్ల సామాజిక వర్గానికి చెందిన అరవ. బాబు, అరవ.చిన్ని, అరవ.రమణ, అరవ శ్రీలత హఠాత్తుగా బతకయ్య గృహంలోకి వచ్చి భోజనం చేస్తున్న ప్లేట్లను తొక్కుకుంటూ లోపలికి వచ్చి బతక్కయ్య వాళ్ళ బంధువైన గుండు నాగలక్ష్మి (వయసు 43) పై విచక్షణ రహితంకోల్పోయి కత్తితో పొత్తికడుపులో, ఛాతి పైన పొడిచాడు రక్తస్రావం అవ్వగా ప్రాణాపాయ స్థితిలో సృహకోల్పోయి కింద పడిపోయింది. నిధితుడు పొడిచి ఇంట్లో నుండి పారిపోయాడు. వెంటనే ఆంబులెన్స్ కి ఫోన్ చేసి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆమె పరిస్థితి సీరియస్గా ఉందని వైద్యులు తెలిపారు. నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. గురువారం రాత్రి బూర బతకయ్య ఆటో లో తన కుమార్తె మరియు తన స్నేహితుడు, స్నేహితుడి పిల్లలు తో కలిసి ఇంటికి తిరిగి వెళ్తుండగా గొల్ల సామాజిక వర్గానికి చెందిన అరవ చిన్ని, గోల్ల వెంకటనారాయణ, కట్టబోయిన సతీష్, కట్టబోయిన అరవింద, కల్లాకుల సత్యనారాయణ, రమణ, కల్లాకుల లక్ష్మం కాంత హత్య ప్రయత్నానికి పాల్పడ్డారు. బతకయ్య తప్పించుకొని పారిపోయాడు అవి సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయని ఆయన తెలిపారు. ఈ విషయం ఎస్సై రాజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# నిరుద్యోగ యువతకు వరం...రాజీవ్ యువ వికాసం పథకం

**లింగాల అజయ్ కుమార్‌వైస్ ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్**



**కొడిమ్యాల,ఏప్రిల్ 11:** భవిష్యత్తును మలిచే గొప్ప పథకం రాజీవ్ వికాసం,ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ లింగాల అజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ పథకం రూ.6,000 కోట్ల భారీ బడ్జెట్ తో రూపుదిద్దుకుందని అన్నారు.మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని,ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన,లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక్కో లబ్ధిదారుడికి అత్యధికంగా రూ. 4 లక్షల ఆర్థిక సాయం అందుతుందని,5 లక్షల మంది ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుం దని తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం,స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారని ధీమా వ్యక్తం చేశారు.సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని కలలు కనే వారికి ఇది భరోసా కల్పించే అవకాశం అని అన్నారు.ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునేవారు కొత్తగా కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయవలసిన అవసరంలేదని అధికారులు స్పష్టం చేశారని,2016 తర్వాత పొందిన ధ్రువీకరణ పత్రాలను కూడా పరిగణలకి తీసుకుంటామని వారు తెలిపారు.రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ వీటిలో ఏ ఒక్కటి ఉన్న సరిపోతుందని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో ఆఫీస్ లో 2 సెట్లు దరఖాస్తు ఫారాలను ఇవ్వాలని కోరారు.అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు.ఇంతటి చక్కని పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంజన్న దర్శనానికై కాలినడకన వస్తున్న దీక్ష స్వాములకు పండ్ల పంపిణీ



**జగిత్యాల,ఏప్రిల్ 11**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా జగిత్యాల జిల్లాలో గల కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో చిన్న జయంతి ఉత్సవాలు శుక్రవారం రోజు నుండి ప్రారంభమ య్యాయి. 3 రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఛత్తిస్గఢ్ రాష్ట్రాల నుండి దాదాపు 3 లక్షలకు పైగా దీక్షాపరులు మరియు సాధారణ భక్తులు అంజన్న దర్శనానికై కాలినడకన, వాహనాలలో వస్తుంటారు.ఈ కార్యక్రమంలో భాగంగా 41 రోజులు దీక్ష తీసుకొని హనుమాన్ మాల విరమణ కొరకు కాలినడకగా వస్తున్న స్వాములకు గోవింద పల్లె ఆర్యవైశ్య సంక్షేమ సంఘం దీక్షపరులకు త్రాగునీరు, అరటిపండ్లు, మజ్జిగ ను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం చిన్న జయంతి మరియు పెద్ద జయంతి సందర్భంగా సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా త్రాగునీరు, అరటిపండ్లు, మజ్జిగ ను అందిస్తుండటం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఊటూరి నవీన్, కార్యదర్శి బొడ్ల రాజు, వాసవి వెల్ఫేర్ అధ్యక్షుడు పల్లేర్ల రాజు, వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, అధ్యక్షులు వాణి నగర్ అధ్యక్షులు బొల్లం పాపయ్య, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గోవింద పల్లె ఆర్యవైశ్య సంక్షేమ సంగం అధ్యక్షులు బొసెట్టి ప్రభాకర్, కోశాధికారి పల్లెర్ల సుధీర్, కార్యవర్గ సభ్యులు పెద్ది సతీష్ కమటాల శ్రీనివాస్,పెద్ది శ్రీనివాస్, సూర శ్రీనివాస్, పిప్పరి శీనివాస్ కటకం శ్రీనాథ్, యాంసాని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**- జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**



**కోరుట్ల ఏప్రిల్ 11**

కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ సామాజిక సంస్కర్త దార్శనికుడు సామాజిక న్యాయ పితామహుడు బలహీన వర్గాల చైతన్య స్ఫూర్తి దాత మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం మహిళా సాధికారత విద్యను పెంపొందించడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు 19వ శతాబ్దంలో జ్యోతిభాపూలే ప్రారంభించిన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం అనే మహోన్నత ఆశయాన్ని 20వ శతాబ్దంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సైతం స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించారు చట్టపరంగా ఎలాంటి వివక్షత తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సామాజిక న్యాయం హక్కులు దక్కాలని పూలే జీవితాంతం పరితపించారని సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో నిర్వహించడం జరిగిందన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు అని మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిల్చాడన్నారు సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోషణ మహాత్ముడు అని కొనియాడారు ఆయన ఆలోచనలను ఆశలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి ఏ ఆర్ అక్బర్ దశరథం చిట్యాల లక్ష్మీనారాయణ నేమూరి భూమయ్య ముల్క ప్రసాద్ సదుల వెంకటస్వామి అల్లం రాజమౌళి శేఖర్ యూట్యూబర్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంజన్న దీక్షా స్వాములకు చిన్నారులచే పండ్లు పంపిణీ

**జగిత్యాల,ఏప్రిల్ 11**

జగిత్యాల జిల్లా కేంద్రం వివిధ గ్రామాల నుండి కాలి నడకన కొండగట్టుకు వెళ్లే హనుమాన్ దీక్షా స్వాములకు శుక్రవారం రోజున సాయంత్రం కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద కరబూజ,పండ్లు, త్రాగునీరు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో బందారి విజయ్, అశోక్, చిన్నారుల పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు సర్వం సిద్ధం

**- నేడు చొప్పదండి నియోజకవర్గంలో లాంఛనంగా ప్రారంభం**

**- 342 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**- 5.86 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా**

**కరీంనగర్ :** ధాన్యం కొనుగోళ్లకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. యాసంగిలో 3.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది. చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం చొప్పదండి నియోజకవర్గంలో లాంఛనంగా కొనుగోళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. జిల్లాలో ప్రతి గ్రామంలోనూ, పెద్ద గ్రామాల్లో అవసరమైతే రెండేసి కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 180, ఐకేపీ ఆధ్వర్యంలో 120, డీసీఎంఎస్ ఆధ్వ ర్యంలో 38, హాకా ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం కోతలు పూర్తవుతుండడంతో రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 342 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 3.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ కొనుగోలు కేంద్రాలలో సన్న,దొడ్డు రకం వరి విత్తనాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో యాసంగిలో 2,66,896 ఎకరాల్లో వరిసాగు జరిగింది. ఇందులో 1,99,051 ఎకరాల్లో దొడ్డు రకాలు, 67,845 ఎకరాల్లో సన్న రకం సాగుచేశారు. వీటిలో సుమారు 40వేల ఎకరాల్లో విత్తనపంట ప్రధానంగా హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్‌లో సాగైంది. వాతావరణం అనుకూలంగా ఉండడంతో ఈసారి 5,86,723 మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని అంచనా వేశారు. దిగుబడిలో 4,57,817 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, 1,28,906 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం వస్తుందని అంచనా వేశారు. రైతుల స్వంత అవసరాలు, సీడ్ దిగుబడి కింద 2,26,713 మెట్రిక్ టన్నులు మినహాయిస్తే 3,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని భావించి ఏర్పాట్లు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలకు 2,74,946 మెట్రిక్ టన్నుల దొడ్డు వరి ధాన్యం, 85,054 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం వస్తుందని భావిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకం వేసేందుకు యంత్రాలు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లను అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. 7,472 టార్పాలిన్ల అవసరం కాగా 4,955 ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. మిగతా వాటిని తెప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం అందు బాటులో ఉన్న ప్యాడీ క్లీనర్లకు మరో 15 ప్యాడీ క్లీనర్లను కొనుగోలు చేసి తెప్పిస్తున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నీడ కోసం టెంట్లు, తాగునీటి వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. సన్న ధాన్యం గుర్తించేందుకు ప్రతి నాలుగైదు కేంద్రా లకు ఒక వ్యవసాయాధికారిని ఇన్‌చార్జిగా నియమించారు. ఆ అధికారి గ్రెయిన్ కాలిఫర్‌తో వరి ధాన్యాన్ని కొలిచి సన్న రకంను నిర్ధారిస్తారు. వరి గింజ 6 మి.మీ.పొడవు, 2 మి.మీ. వెడల్పు ఉంటేనే సన్నరకంగా గుర్తిస్తారు. గతంలో జిల్లాలో 336 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఈసారి అదనంగా మరో 6 కేంద్రాలతో మొత్తం 342 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం వెంటవెంటనే కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెబుతున్నారు. అంతే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే రైసుమిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

